# 1

## మూల వాక్యము: లూకా 22:19

# ప్రభువు రాత్రి భోజనపు అర్థము (1)

సంఘము ఆచరించు ప్రభువు రాత్రి భోజనమును, సంఘముతో కలిసి మా కుటుంబము ఆరాధించును, మా తల్లిగారు తినునప్పుడు తాగునప్పుడు గమించుట నాకు బాగా జ్ఞాపకం. నా తండ్రి బాప్తిస్మము పొందియుండ లేదు గనుక ఆ సమయములో ఆయన దానిని తీసుకోలేదు. రొట్టె మరియు గిన్నె అందించబడుచున్నప్పుడు నేను నా తల్లిని గమనించి “నీవు ఏమి తింటున్నావు? నీవెందుకు తిన్నావు? నాన్న ఎందుకు తినడు? నేనెందుకు తినకూడదు? నీవేమి త్రాగావు? నేనెప్పుడు వాటిని తీసుకోవచ్చు?” అని ఇలాంటి ప్రశ్నలు అడిగాను.

నా తల్లి నెమ్మదిగా “ష్ ... మనం ఇంటికి వెళ్ళినప్పుడు చెప్తాను” అని చెప్పింది.

పెద్దవాళ్ళు ప్రభువు రాత్రి భోజనములో పాలుపొందుటను నేను చూచినప్పుడు, వారు ఒకరకమైన భక్తిపూర్వకమైన భయమును కల్గియున్న అనుభూతిని నేను గ్రహించాను. వారు తలలు వంచారు, కళ్ళు మూశారు, జాగ్రత్తగా పవిత్రతతో ధ్యానిస్తూ రొట్టెను మరియు పాత్రను తీసుకున్నారు. ఆలోచనలో, ధ్యానములో గంభీరముగా వారు పాల్గొనినట్టు కన్పించారు.

సత్య నిష్ఠతో ఆచరించు కారణాన్ని బట్టి, నేను ఎప్పుడు ప్రభువు రాత్రి భోజనము గైకొనగలనో అనే సమయంకొరకు ఎదురు చూశాను. దాని ఉద్దేశము మరియు అర్థమును నేర్చుకోవాలని అనుకున్నాను.

నేను ఇప్పుడు పెద్దవాడను, ప్రభువు రాత్రి భోజనము మరియు దాని అర్థము మరియు తాత్పర్యము గూర్చిన బోధను పరీక్షించు సమయము మరియు అవకాశము నాకు కలిగెను.

### క్రీస్తును మనం జ్ఞాపకం చేసుకుంటాము

ప్రభువు రాత్రి భోజనము, క్రైస్తవ్యమంతయూ సిలువ వేయబడిన యేసు చుట్టు నిర్మించబడినది (1 కొరింథీయులకు 2:1, 2). పౌలు ఈలాగు వ్రాశాడు,

> నాకియ్యబడిన ఉపదేశమును మొదట మీకు అప్పగించితిని. అదేమనగా, లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపములనిమిత్తము మృతిపొందెను, సమాధి చేయబడెను, లేఖనముల ప్రకారము మూడవదినమున లేపబడెను (1 కొరింథీయులకు 15:3, 4).

క్రైస్తవులు యేసు యొక్క మరణమును, పునరుత్థానమును మరియు ఆయన రాకడను జ్ఞాపకము చేసుకొనుటకు ఆయన ప్రభువు రాత్రి భోజనమును ఇచ్చియున్నాడు. మన విశ్వాసము వీటిపై ఆధారపడియున్నందున మనము తరచుగా వీటిని జ్ఞాపకము చేసికొనవలసినవారమైయున్నాము. క్రైస్తవ జీవితానికి అవి అర్థాన్ని ఇస్తాయి.

యేసు బలిద్వారా మన పాపములు కడుగబడెను (ప్రకటన 1:5) మరియు పరలోకములో మనకు శాశ్వతమైన జీవము ఆయనతో కలదని నిరీక్షణ కలిగి ఉంటాము (1 కొరింథీయులకు 15:22-24; 1 పేతురు 1:3, 4). ఆయన పునరుత్థానము ద్వారా మనకు పునరుత్థానము కలదని నిరీక్షణ కలిగి ఉంటాము (1 కొరింథియులకు 15:14, 17). ప్రభువు రాత్రి

భోజనములో మనము ఈ సత్యాలపై ధ్యానిస్తాము.

పస్కా గొఱ్ఱెపిల్ల, మరియు ఇశ్రాయేలీయుల పాపపు బలి అర్పణలు యేసు బలిని ముందుగా ప్రదర్శించినవి (1 కొరింథీయులకు 5:7; హెబ్రీయులకు 10:1). గొఱ్ఱెపిల్లవలె, ఆయన రక్తము చిందించుటద్వారా మానవులందరి పాపములు క్షమించబడునట్లు చేసెను, రక్తము లేకుండ పాపక్షమాపణ కలుగదు (హెబ్రీయులకు 9:22).

మన పాపముల కొరకు భువికి వచ్చి మరియు మన పాపముల కొరకై బలి అయిన ఆయనను బాధించబడుచున్న మన రక్షకుని యెషయా యొక్క ప్రవచనము నాటకీయంగా చిత్రీకరించింది:

> మన యతిక్రమక్రియలనుబట్టి అతడు గాయపరచబడెను
> మన సమాధానార్థమైన శిక్ష అతనిమీద పడెను
> అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది (యెషయా 53:5).
>
> ... ఏలయనగా మరణము నొందునట్లు అతడు తన ప్రాణమును ధారపోసెను
> అతిక్రమము చేయువారిలో ఎంచబడినవాడాయెను
> అనేకుల పాపమును భరించుచు
> తిరుగుబాటు చేసినవారిని గూర్చి విజ్ఞాపనము చేసెను (యెషయా 53:12).

ప్రభువు రాత్రి భోజనము ఆచరించుట ద్వారా యేసు మరణము ప్రచురింపబడుతుంది. ప్రభువు రాత్రి భోజనములో పాల్గొనువారముగా, మనము ఆయన శరీరము మరియు రక్తము మీద ధ్యానము చేస్తాము. యేసు బలిని మరియు మన పాపములకొరకు ఆయన మరణమును మరణమును జయించి లేచిన మరియు పరలోకమందు జీవించుచున్న ప్రభువును అర్థము చేసుకుంటాము. అందుకు దేవునికి కృతజ్ఞతలు తెలుపుతాము.